# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 79 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 17 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ వద్ద అక్రమ కట్టడాలను కూల్చేసిన హైడ్రా

హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే ఉదయం)

నగరంలోని గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ వద్ద అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు తొలగించారు. ఇక్కడి ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఅవుట్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. ఈక్రమంలో లేఅవుట్‌లో రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. మరోవైపు కోర్టు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం అధికారులు చర్యలు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య అనుమతులు లేని నాలుగు షెడ్లు, నిర్మాణంలో ఉన్న భవనాన్ని కూల్చేశారు.

# రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతికి తేనీటి విందు



హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే ఉదయం) భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. ఈ మేరకు ఆదివారం బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి రాకతో రాజ్‌భవన్‌లో గవర్నర్ తేనీటి విందు ఏర్పాటు చేశారు. గవర్నర్ తేనీటి విందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తదితరులు హాజరయ్యారు.

## స్ఫూర్తి ప్రదాతలకు రామోజీ అవార్డులు

### విభిన్న రంగాల్లో ప్రతిభ చూపిన ఏడుగురికి ప్రదానం

### జ్ఞాపిక, ప్రశంసాపత్రంతోపాటు రూ.10లక్షల చొప్పున నగదు బహుమతి

### ఉపరాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్, తెలుగు రాష్ట్రాల సీఎంలు సహా ప్రముఖుల హాజరు

### ఏటా అవార్డులు ప్రదానం చేస్తామని రామోజీ గ్రూపు ప్రకటన

### రామోజీ ఇంగ్లీషు-తెలుగు, తెలుగు-తెలుగు నిఘంటువుల ఆవిష్కరణ




హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే ఉదయం)

రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ వేదికపై ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో.. ఫిల్మ్‌సిటీ ఎండీ విజయేశ్వరి, జర్నలిజం విభాగంలో అవార్డు గ్రహీత జయదీప్ హార్దికర్, సామాజికసేవ విభాగంలో అవార్డు గ్రహీత ఆకాశ్ టాండన్, రామోజీ గ్రూపు సంస్థల సీఎండీ కిరణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మహిళా సాధికారత అవార్డు గ్రహీత పల్లవీ ఘోష్, గ్రామీణాభివృద్ధి అవార్డు గ్రహీత అమలా అశోక్ రూయా, సైన్స్ అండ్ టెక్నాలజీ అవార్డు గ్రహీత గాలి మాధవీలత, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కళలు-సంస్కృతి అవార్డు గ్రహీత సాతుపాటి ప్రసన్నశ్రీ, యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత బొల్లా శ్రీకాంత్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్.వి.రమణ, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన 'రామోజీ ఎక్సలెన్స్ అవార్డు'ల ప్రదానం ఆదివారం వేడుకగా జరిగింది. సమాజ హితమే లక్ష్యంగా శ్రమిస్తూ వివిధ రంగాల్లోని ప్రతిభా మూర్తులను గుర్తించి పట్టం కట్టారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ వేడుక కనులపండువగా సాగింది. పాత్రికేయం, గ్రామీణాభివృద్ధి, సామాజికసేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళలు-సంస్కృతి, మహిళా సాధికారత, యూత్ ఐకాన్ విభాగాల్లో సేవలందించిన వ్యక్తులకు ఈ పురస్కారాలను అందజేశారు. పురస్కార గ్రహీతలకు జ్ఞాపిక, ప్రశంసాపత్రంతోపాటు రూ.10లక్షల చొప్పున అందజేశారు. దేశవ్యాప్తంగా ఆయా రంగాల్లో ప్రతిభ కనబరిచిన సుమారు 900 మంది కృషిని పరిశీలించి వారిలో నుంచి ఏడుగురిని ఎంపిక చేశారు. భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ, ..మిగతా 2లో

## రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణకు

# నాలుగో అద్భుతం

### సీఎం రేవంత్

### రామోజీరావు 89వ జయంతి సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం

### ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

### తెలుగు సినిమా ఎదుగుదలలో ఆర్‌ఎఫ్‌సీ పాత్రను కొనియాడిన ముఖ్యమంత్రి

### ఈనాడు, ఈటీవీ తెలుగు ప్రజల జీవితంలో భాగమయ్యాయని వ్యాఖ్య

### రామోజీ ఆశయాలను కొనసాగిస్తున్న కుటుంబాన్ని అభినందించిన రేవంత్



హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే ఉదయం)

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకుని రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు-2025 ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రామోజీ ఫిల్మ్ సిటీని రాష్ట్రానికి 'నాలుగో అద్భుతం'గా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ వేడుకలో రామోజీరావు దార్శనికతను, ఆయన సేవలను ప్రముఖులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి ..మిగతా 2లో



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టులు హతం

### అందులో ఇద్దరు మహిళలు!

సుక్మా, నవంబర్ 16 (నమస్తే ఉదయం)

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ చురుగ్గా సాగుతోంది. సుక్మా జిల్లాలో ఆదివారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. ఆ తర్వాత మావోయిస్టుల వద్ద ఉన్న 303 రైఫిల్, బీజీఎల్ లాంచర్లు, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినవారిని మిలిషియా కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడైన మద్వి దేవా, సీఎన్‌ఎం కమాండర్ పోడియం గంగి, కిష్టారం ఏరియా కమిటీ సభ్యుడు సోడి గంగిగా గుర్తించారు. ఎన్‌కౌంటర్‌లో హతమైన మావోస్టులపై చెరో రూ.5 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. సుక్మా జిల్లాలోని భేజ్జీ, చింతగుఫా సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో జిల్లా రిజర్వ్‌గార్డ్ (డీఆర్‌జీ) ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ఆదివారం ఉదయం తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం నుంచి ఇరువైపుల నుంచి కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతం ..మిగతా 2లో



## నిడిగొండలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆగి ఉన్న ఇసుక లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16 (నమస్తే ఉదయం) : రాష్ట్రంలో ఇటీవల జరిగిన తాండూరు - వికారాబాద్ బస్సు ప్రమాదం మరవకముందే మరో దారుణ రోడ్డు ప్రమాద ఘటన వరంగల్ - హైదరాబాద్ జాతీయ రహదారి పై ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జిల్లాలోని రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామం సమీపంలో రోడ్డు పై ఆగి ఉన్న ఇసుక లారీని ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రోడ్డు పై ఆగి ఉన్న టీజీ 07 యుకె 5469 నంబర్ గల ఇసుక లారీ వరంగల్ డిపోకు చెందిన టీజీ 03జెడ్ 0046 నంబర్ గల ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఇద్దరు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు దిండిగల్ కు చెందిన పులమాటి ఓం ప్రకాష్, హనుమకొండ కు చెందిన నవదీప్ సింగ్ మృతి చెందారు. గాయాలైన ప్రయాణికులను పోలీసులు చికిత్స నిమిత్తం జనగామ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. బస్సు డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

## మరోసారి సీఎంగా నీతీశ్

### 19 లేదా 20 తేదీలలో కొత్త ప్రభుత్వం కొలువు తీరే అవకాశం

పాట్నా, నవంబర్ 16 (నమస్తే ఉదయం)

ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే విజయం సాధించడంతో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి నేతలు చర్యలు చేపట్టారు. మరోసారి బిహార్ ముఖ్య మంత్రిగా నీతీశ్ కుమార్ కొనసాగుతారని కూటమి వర్గాలు పేర్కొన్నాయి. నవంబర్ 19 లేదా 20 తేదీలలో కొత్త ప్రభుత్వం కొలువు తీరే అవకాశం ఉన్నట్లు తెలిపాయి. ఇందుకు పట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ..మిగతా 2లో



# స్ఫూర్తి ప్రదాతలకు రామోజీ అవార్డులు





**మొదటి పేజీ తరువాయి...**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ లిఖితపూర్వక సందేశాన్ని పంపించారు. సమాజసేవ, వృత్తి నైపుణ్యాన్ని గుర్తించాలనే రామోజీరావు సంకల్పాన్ని కొనసాగించేలా అవార్డుల ప్రదానాన్ని ఏటా కొనసాగిస్తామని రామోజీ గ్రూపు సంస్థల సీఎండీ సీహెచ్ కిరణ్ ప్రకటించారు.

శ్రీకాంత్ బొల్లా, అమలా అశోక్ రూయాలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్.. ప్రొ.మాధవీలతకు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ.. ఆకాశ్ టాండన్, సాతుపాటి ప్రసన్నశ్రీలకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. జయదీప్ హార్దికర్, పల్లవీ ఘోష్‌లకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా రామోజీ ఫౌండేషన్ రూపొందించిన రామోజీ ఇంగ్లిష్–తెలుగు, తెలుగు–తెలుగు నిఘంటువులను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్.వి.రమణ ఆవిష్కరించారు. రామోజీరావు జీవిత ఘట్టాలకు సంబంధించి కృత్రిమ మేధ ఆధారంగా రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. ముందుగా వేదికపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహ్లాదంగా, వినోదభరితంగా సాగాయి. రామోజీరావు కృషిని చాటుతూ కీరవాణి బృందం ఆలపించిన ప్రత్యేక గీతం, పలు రాష్ట్రాల సంస్కృతిని చాటేలా ప్రదర్శించిన నృత్య రూపకం ఆకట్టుకున్నాయి. అవార్డును స్వీకరించిన అనంతరం శ్రీకాంత్ బొల్లా మరోమారు వేదికపైకి రాగా ఇద్దరు ముఖ్యమంత్రులు ఆయనను ఆలింగనం చేసుకొని అభినందించారు.

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నుంచి అవార్డులు అందుకుంటున్న అమలా అశోక్ రూయా(గ్రామీణాభివృద్ధి), శ్రీకాంత్ బొల్లా(యూత్ ఐకాన్)

**పురస్కార గ్రహీతల కృషి..**

కశ్మీర్‌లో ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ వంతెనను డిజైన్ చేసిన బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ మాధవీలత

కరవు ప్రాంతాల్లో చెరువులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేపట్టి జల సంరక్షణతో 18 లక్షల గ్రామీణ ప్రజల జీవితాలను మార్చిన అమలా అశోక్ రూయా

మురికివాడల చిన్నారుల విద్యాబుద్ధుల కోసం 'పెహచాన్' పాఠశాలలను ఏర్పాటు చేసిన ఆకాశ్ టాండన్

వైకల్యాన్ని అధిగమించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా రాణిస్తూ యూత్ ఐకాన్‌గా నిల్చిన శ్రీకాంత్ బొల్లా

గిరిజన భాష పరిరక్షణ, మహిళా సాధికారతకు కృషి చేస్తున్న సాతుపాటి ప్రసన్నశ్రీ

భూనిర్వాసితుల సమస్యలు, రైతుల ఆత్మహత్యలు, వలసలపై పరిశోధనలు చేసిన స్వతంత్ర జర్నలిస్ట్ జయదీప్ హార్దికర్

మనుషుల అక్రమ రవాణా నియంత్రణకు కృషి చేసిన పల్లవీ ఘోష్



## ఫతేనగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్ పల్లి, నవంబర్ 16 (నమస్తే ఉదయం) కార్తీక మాస సమాధాన ఉత్సవాలలో భాగంగా ఫతేనగర్ డివిజన్ లోని శివాలయం దేవస్థానం లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆ మహా శివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, టెంపుల్ చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్, సూరజ్ తివారి, రాజు ముదిరాజ్, క్రాంతి, రాము, నాగేష్, కిట్టు, ఎజాజ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**మొదటి పేజీ తరువాయి...**

అయ్యారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. గతంలో అమాయక ప్రజలపై జరిగిన అనేక దాడుల్లో వీరి హస్తం ఉందని అధికారులు తెలిపారు.

**మరణించిన మావోయిస్టుల పేర్లు, వారి హెూదాలు**

మడ్వి దేవా

ఇతడు మిలిషియా కమాండర్, ప్రసిద్ధ స్నిపర్, కొంటా ఏరియా కమిటీ సభ్యుడు. మడ్వి దేవాపై రూ.5 లక్షల రివార్డు ఉంది. అనేక మంది అమాయక ప్రజలు ప్రాణాలు తీయడం, సైనికులపై దాడుల్లో మడ్వి దేవా హస్తం ఉంది.

పోడియం గంగి


సీఎన్‌ఎం కమాండర్ అయిన పోడియం గంగి, కొంటా ఏరియా కమిటీ సభ్యురాలు. ఆమెపై రూ.5 లక్షల రివార్డు ఉంది.

సోడి గంగి

సోడి గంగి కిష్టారామ్ ఏరియా కమిటీలో చురుకైన సభ్యురాలు. ఆమెపై రూడా రూ.5 లక్షల రివార్డు ఉంది.

**'బస్తర్ డివిజన్‌లో చివరి అంకంలో మావోయిజం'**


కాగా, సుక్మా జిల్లా ఎన్‌కౌంటర్‌పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పట్టిలింగం స్పందించారు. బస్తర్ ప్రాంతంలో మావోయిజం ఇప్పుడు చివరి దశలో ఉందన్నారు. మావోయిస్టు కేడర్ హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప వారికి వేరే మార్గం లేదని తెలిపారు. నిర్ణీత సమయంలోపు బస్తర్‌లో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అన్నారు. సైనికుల ధైర్యం మావోయిస్టుల వ్యూహాన్ని విఫలం చేసిందన్నారు. "ఈ ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు మరో పెద్ద ఎదురుదెబ్బ. 2025లో ఇప్పటివరకు 233 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఉన్నత స్థాయి కేంద్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ లీడర్లు ఉన్నారు." అని సుందర్ రాజ్ తెలిపారు.



## రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణకు నాలుగో అద్భుతం

**మొదటి పేజీ తరువాయి...**

సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఆయనతో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ మహేశ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రామ్ మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తదితర రాజకీయ, పారిశ్రామిక, సినీ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణమని కొనియాడారు. "హైదరాబాద్‌కు చారిత్రకంగా చార్మినార్, గోల్కొండ కోట వంటి అద్భుతాలు ఉన్నాయి. ఆధునిక యుగంలో హైటెక్ సిటీ మరో అద్భుతంగా నిలిచింది. ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిల్మ్ సిటీ నాలుగో అద్భుతంగా చేరింది. ఇది తెలంగాణకు దక్కిన గొప్ప ఆస్తి" అని ఆయన పేర్కొన్నారు. రామోజీ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ అవార్డులను ఏర్పాటు చేసిన వారి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు సినిమా పరిశ్రమ ఎదుగుదలలో రామోజీ ఫిల్మ్ సిటీ పోషించిన పాత్రను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు నంది అవార్డులతో పరిమితమైన తెలుగు సినిమా, నేడు ఆస్కార్ స్థాయికి చేరిందంటే అందుకు రామోజీ ఫిల్మ్ సిటీ, ఇక్కడి స్టూడియోలు అందించిన చేయూత ఎంతో ఉంది" అని వివరించారు. ఈనాడు పత్రిక 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ, రామోజీరావు తెలుగు ప్రజల దినచర్యలో భాగమైపోయారని అన్నారు. "ప్రతిరోజూ ఉదయం ఈనాడు చదవడం, రాత్రి ఈటీవీ వార్తలు చూడటాన్ని ఆయన ఒక అలవాటుగా మార్చారు. ఇది రాజకీయ నాయకులకు సైతం ఒక వ్యసనంగా మారింది" అని తెలిపారు. తాను కూడా రోజూ ఈనాడు చదువుతానని, రాత్రి 9 గంటలకు ఈటీవీ వార్తలు చూస్తానని సీఎం తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. రామోజీరావు తన జీవితంలో ప్రతి రంగంలో 'నెంబర్ వన్'గా నిలవడానికి రోజుకు 18 గంటలు శ్రమించారని, ఆయన స్ఫూర్తి అందరికీ ఆదర్శమని రేవంత్ రెడ్డి కొనియాడారు.



టెంపుల్ అల్వాల్ లో ఆవిష్కరణకు సిద్ధమైన భారీ హనుమాన్ విగ్రహం...

## టెంపుల్ అల్వాల్‌లో భారీ హనుమాన్ విగ్రహం

**త్వరలోనే భారీ హనుమాన్ విగ్రహావిష్కరణ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) నవంబర్ 16 (నమస్తే ఉదయం) టెంపుల్ అల్వాల్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని విగ్రహ దాత జోగి రాజు చెప్పారు. ఈ నెల18వ తారీకున మంగళవారం సాయంత్రం విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని విగ్రహ దాత తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమంతుని ఆశీస్సులు పొందాలని ఆయన భక్తులను కోరారు.



## అయ్యప్ప స్వామికి సేవలు చేయడం అదృష్టంగా భావిస్తున్నాం

**ఆలయ చైర్మన్ కమిటీ వడ్డేపల్లి రాజేశ్వరరావు**

కూకట్ పల్లి, నవంబర్ 16 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం మండల పూజలు ప్రారంభమైన సందర్భంగా ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు నవంబర్ 16 నుంచి జనవరి 1 వరకు రోజు మధ్యాహ్నం అన్న సమారాధన (బిక్ష), సాయంత్రం పడిపూజ అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతుందని వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి తెలిపారు. మొదటిరోజు అన్న సమారాధన కార్యక్రమంలో రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించి సహబంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సేవలో పాల్గొనడం ఒక మహోన్నతమైన అదృష్టమని, మండల కాలంలో భక్తులకు అన్నసమారాధన, పడిపూజలు, సేవా కార్యక్రమాలు మరింత భక్తిహర్షాలను పంచుతాయని వారు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతామని చెప్పారు. పరిపూర్ణమైన భక్తి భావంతో స్వామి దర్శనం పొందాలని ఆశీర్వదించారు.

## మరోసారి సీఎంగా నీతీశ్

**మొదటి పేజీ తరువాయి...**

ఉంది. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం గాంధీ మైదానంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం ఆదివారం గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు సమర్పించనుందని.. ఆ తర్వాత కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాణస్వీకారానికి 19 లేదా 20లలో ఏ తేదీని నిర్ణయిస్తారనే విషయం ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్‌పై ఆధారపడి ఉంటుందని తెలిపాయి. సోమవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో అసెంబ్లీ రద్దుకు ఆమోదం తెలిపే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత నీతీశ్ తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పిస్తారు. తద్వారా కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు చర్యలు ప్రారంభమవుతాయి.

**దేశంలో అత్యధిక కాలం పనిచేసిన తొలి 10 మంది సీఎంలు వీళ్లే..**

మంత్రివర్గంలో సింహభాగం భాజపాకు.. కొత్త ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పు కోసం కేంద్రమంత్రి అమిత్‌షాతో కూటమి నేతలు శనివారం సమావేశమైనట్లు తెలుస్తోంది. మంత్రివర్గంలో భాజపాకు సింహభాగం వాటా దక్కే అవకాశం ఉన్నట్లు కూటమి వర్గాలు పేర్కొన్నాయి. తర్వాతి స్థానంలో జేడీయూ ఇతర పార్టీలు ఉన్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్)కి మూడు మంత్రి పదవులు ఇవ్వనున్నట్లు సమాచారం.

## రామోజీరావు ఒక వ్యక్తి కాదు, శక్తిమంతమైన వ్యవస్థ: వెంకయ్యనాయుడు

**రామోజీ ఫిల్మ్‌సిటీలో ఘనంగా రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవం**

**రామోజీరావు ఒక వ్యక్తి కాదు, శక్తి అని కొనియాడిన వెంకయ్యనాయుడు**

**హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే ఉదయం)**

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక శక్తిమంతమైన వ్యవస్థ అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అభివర్ణించారు. స్వయంకృషి, క్రమశిక్షణ, పట్టుదలతో అనేక రంగాల్లో అద్భుత విజయాలు సాధించి, భావి తరాలకు మార్గదర్శకంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు. రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం రామోజీ ఫిల్మ్‌సిటీలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, "రామోజీరావు లేని ఆయన సంస్థలను ఊహించుకోలేకపోతున్నాను. ఆయన కేవలం ఒక వ్యక్తి కాదు, అదొక శక్తి. జనహితమే జర్నలిజం అని నమ్మి ఆచరించిన మహామనీషి. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి, ప్రపంచమంతా తెలుగువారి వైపు చూసేలా ఎదిగిన ఆయన జీవితం యువతకు గొప్ప స్ఫూర్తి. ఆయన సంస్థల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎందరో లబ్ధి పొందారు. తెలుగు ప్రజల హృదయాల్లో ఆయన స్థానం శాశ్వతం" అని పేర్కొన్నారు. ప్రజా జీవితంపై రామోజీరావు వేసినంత బలమైన ముద్ర ఇటీవలి కాలంలో మరెవరూ వేయలేదని ఆయన అన్నారు. విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను రామోజీరావు జయంతి సందర్భంగా సత్కరించడం అభినందనీయమని వెంకయ్యనాయుడు అన్నారు. "రామోజీరావు కేవలం వ్యాపారవేత్త మాత్రమే కాదు, తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన క్రాంతి దర్శి. సామాజిక నిబద్ధత అనే పునాదిపై తన విజయ సౌధాన్ని నిర్మించుకున్నారు. ఆయన పత్రికను ధర్మయుద్ధం కోసం ఉపయోగించారు. తెలుగు పోతే వెలుగు లేదు. మన మాతృభాషను కాపాడుకోవడమే మనం రామోజీరావుకు ఇచ్చే నిజమైన నివాళి" అని ఆయన ఉద్ఘాటించారు.

# రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు



లింగానికి పూజలు చేస్తున్న బండ్ల జ్యోతి రెడ్డి



ఉసిరి చెట్టుకు నమస్కరిస్తున్న జ్యోతి



వనభోజన ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న జ్యోతి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనభోజనాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నదీ అగ్రహారంలోని కృష్ణానదీ తీరాన రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీకమాసం వన భోజన మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఉసిరిచెట్టుకు మహిళలు పూజలు చేశారు. రెడ్డి సంఘం పెద్దలు యోగి వేమారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా రెడ్డి గురుపీఠం పీఠాదిపతి వేమానందస్వామి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధా రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి, తనయుడు బండ్ల సాయిసాకేత్ రెడ్డి, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండ్ల జ్యోతి మాట్లాడుతూ రెడ్లలోని పేదల అభివృద్ధికి సహాయ పడాలని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకురాలు డికె స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ...రెడ్ల లో ఉన్న పేద రెడ్లను గుర్తించి ఆదుకుని పది మందికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలలో కూడా పేద వాళ్ళు ఉన్నారని గుర్తించి వారికి %జుబొ% ద్వారా 10 % రిజర్వేషన్ తీసుకు వచ్చిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కి దక్కుతుందన్నారు. రెడ్డి సామాజిక వర్గం ఐక్యతతో ఉండి అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వెంకటరాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి, యువ సేవా సమితి హర్షవర్దన్ రెడ్డి, సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం పురుషోత్తం రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, సీతారాం రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్ రాధా రెడ్డి, రెడ్డి సేవాసమితి అధ్యక్షుడు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు భీమ్ రెడ్డి నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి ,మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు బాలేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి కోట్ల వీరేశ్ రెడ్డి,గీత రెడ్డి,మరియు తపస్ శ్రీధర్ రెడ్డితో పాటు ఆ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.



బండ్ల జ్యోతిని సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న సమితి ప్రతినిధులు



డికె.స్నిగ్ధా రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న రెడ్డి సేవాసమితి ప్రతినిధులు



వనభోజన కార్యక్రమంలో లింగానికి అందజేస్తున్న డికె.స్నిగ్ధా రెడ్డి.

## మోదీనాయకత్వంతోనే దేశం అభివృద్ధి
## జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

### దేశ ప్రజల మెచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ

### బొల్లారం బిజెపిలో యువత చేరికలు

### పార్టీలోకి ఆహ్వానించిన సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



వివిధ పార్టీల నాయకులకు పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న బిజెపి నాయకురాలు గోదావరి అంజిరెడ్డి

పటాన్ చెరు,నవంబర్ 16(నమస్తే ఉదయం): ప్రధాని మోడీ ఆలోచనా విధానంతోనే దేశంలో అభివృద్ధి సాధ్యమైందని సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన సుమారు ఎనభై మంది యువకులను భారతీయ జనతా పార్టీ లోకి ఆమె కండువా కప్పి ఆహ్వానించారు. యువకులు పెద్ద ఎత్తున బిజెపిలో చేరడానికి, దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి, స్థానికంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే ప్రధాన కారణం ఆమె అన్నారు. బొల్లారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ చేరికలలో భాగంగా పాతబస్తీ, పెద్దమ్మ గుడి ప్రాంతానికి చెందిన సుమారు ముప్పై మంది యువకులు, అలాగే వినాయక నగర్ లో సమీర్ నేతృత్వంలో సుమారు యాభై మంది యువకులు పార్టీ సిద్ధాంతాలకు, నాయకత్వానికి ఆకర్షితులై బీజేపీలో చేరినట్లు ఆనంద్ కృష్ణారెడ్డి చెప్పారు. కిషోర్ చారి నేతృత్వం వహించిన ఈ యువతను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భరత్ చారి, రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ అఖిల్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు అరుణ్, బన్నీ, విష్ణుచారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదలా పై ప్రజలను చైతన్యం చేసేందుకు ఏరైవ్ ఏ లైవ్:





### జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్

### జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ తనిఖీలు

### స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 16(నమస్తే ఉదయం) రాష్ట్ర ప్రజలను రోడ్డు ప్రమాదాల పై చైతన్య పరిచేలా రాష్ట్ర డిజిపి చేపట్టిన ఏ రైవ్ ఏ లైవ్ కార్యక్రమం లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ బంకుల దగ్గర, జాతీయ రహదారి లింక్ రోడ్ల దగ్గర జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖిలను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు స్వయంగా పర్యవేక్షించారు. అందులో భాగంగా పోలీస్ అధికారులు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లను రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పూటన్ పల్లి స్టేజి దగ్గర, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రవల్లి చౌరస్తా దగ్గర ఎస్పీ శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలను రోడ్డు ప్రమాదాల పై చైతన్య పరిచేలా చేసి రోడ్డు ప్రమాదాల నుండి కాపాడేందుకు రాష్ట్ర డిజిపి చేపట్టిన ఏ రైవ్ ఏ లైవ్ కార్యక్రమం లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆదివారం పెట్రోల్ బంకుల, జాతీయ రహదారి లింక్ రోడ్ల దగ్గర డ్రంక్ అండ్ డ్రైవ తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎవరినా డ్రంక్ చేసి తమ వాహనాలకు పెట్రోల్ లేదా డీజిల్ వంటివి పొయించుకొని జాతీయ రహదారుల పైకి వస్తున్నారు, తద్వారా జాతీయ రహదారుల పై పెద్ద పెద్ద ప్రమాదాలకు కారణం అవుతున్నారు ఆలా జరుగకుండా ఉండేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, రోడ్డు సేఫ్టీ కమిటీలు ప్రజలను చైతన్యం చేసేలా అవగాహనా కల్పించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం లా అండ్ ఆర్డర్, సాయుధ దళ బలగాల తో తనిఖీలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 42 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు పరచడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. ఈ తనిఖిలలో అలంపూర్ సి ఐ రవి బాబు, గద్వాల్ సి ఐ టంగుటూరి శ్రీను, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, సిబ్బంది, సాయుధ దళ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవుని సన్నిధికి చేరిన దైవ సేవకురాలు సిస్టర్ కృపా రత్నం



సిస్టర్ చెవాకుల కృపా రత్నం

అమలాపురం, నవంబరు 16 (నమస్తే ఉదయం) : 53 సంవత్సరాల పాటు యేసయ్య మార్గములో జీవిస్తూ ఆయన రాజ్య సువార్తలో పాలుపంచుకున్న దైవ సేవకురాలు సిస్టర్ చెవాకుల కృపా రత్నం శనివారం అర్ధరాత్రి దేవునిలో నిద్రించారు. దైవదాసులు దివంగత సిహెచ్ ప్రభుదాస్ తో కలిసి ఆయన సహచరిణిగా అమలాపురం పాలగుమ్మి ప్రాంతంలో 53 సంవత్సరాలు పాటు మన్నా సంఘ కాపరిగా పనిచేశారు. మన్నా మినిస్ట్రీస్ మొదటి తరం సంఘ సేవకులలో వీరు ఒకరని చెప్పవచ్చు. సిస్టర్ సిహెచ్ కృపా రత్నం పెద్ద కుమారుడు సీ హెచ్ జాన్ మోజెస్ హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని మన్నా ఫుల్ గాస్పల్ చర్చిలో సంఘ కాపరిగా ఉన్నారు . ఆయన కుమార్తెలు సిస్టర్ శిరోమణి, సిస్టర్ విజయ, సిస్టర్ కృపా కుమారి ముగ్గురు కూడా దేవుని పరిచర్యలోనే కొనసాగుతున్నారు. సిస్టర్ కృపా రత్నం దేవుని లో నిద్రించారని తెలుసుకున్న చత్తీస్ ఘడ్ బిలాయి లో ఉన్న సిస్టర్ శిరోమణి సంఘ సభ్యులతో పాటు విజయనగరంలో సేవ చేస్తున్న సిస్టర్ విజయ సంఘ సభ్యులు, రాజేంద్రనగర్ మన్నా చర్చ్ సంఘ సభ్యులు పాలగుమ్మి కి చేరుకుని దైవ సేవకురాలు సిస్టర్ కృపా రత్నం భౌతిక కాయాన్ని సందర్శించి సంతాపం ప్రకటించారు. అమలాపురం పరిసర ప్రాంతాల కు చెందిన సంఘ కాపరులు, విశ్వాసులు పాలగుమ్మి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. సోమవారం ఉదయం పాలగుమ్మి లో సిస్టర్ కృపా రత్నం సమాధి కార్యక్రమాలు జరుగుతాయని బందువులు తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి,

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాలకుర్తి పీహెచ్‌సీకి కుర్చీల విరాళం



కుర్చీలను అందచేస్తున్న ఎమ్మెల్యే లయన్స్ క్లబ్ మెంబెర్స్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16(నమస్తే ఉదయం): జిల్లా లోని పాలకుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన కుర్చీలను పాలకుర్తి లయన్స్ క్లబ్ వారు విరాళంగా అందజేశారు. ఈ సేవా కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు హాజరై కుర్చీలను అధికారులకు అందజేశారు. ఆరోగ్య కేంద్రంలో రోజువారీ సేవలు పొందేందుకు వచ్చే వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉండటంతో కూర్చునే సౌకర్యాల లేకపోవడంతో, వివరాలు తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కొత్త కుర్చీలతో రోగులకు విశ్రాంతి కలిగేలా వసతులు మెరుగుపడనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. పాలకుర్తి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆరోగ్య కేంద్రంపై రోజురోజుకు పెరుగుతున్న ప్రజాభారం నేపథ్యంలో లయన్స్ క్లబ్ ముందుకొచ్చి కుర్చీలను అందజేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవలో ముందున్న సంస్థలు ప్రజల అవసరాలకు అండగా నిలవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. అనంతరం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ఉదాహరణగా నిలిచే సేవా కార్యక్రమాలు చేస్తోందని. ఆరోగ్య కేంద్రాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రభుత్వం, ప్రజలు, సేవా సంస్థలు కలిసి పనిచేస్తే గ్రామీణ ఆరోగ్య రంగం మరింత బలపడుతుందని. ప్రజా సేవలో ఇలాంటి కార్యక్రమాలు ప్రేరణనిస్తాయని,లయన్స్ క్లబ్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

# సామూహిక, సంఘటిత శక్తి ద్వారానే రాజ్యాధికారం సాధ్యం: మాణిక్ యాదవ్



కార్తీకమాసం వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సోదరులు

పటాన్ చెరు, నవంబర్ 16(నమస్తే ఉదయం): సామూహిక, సంఘటిత శక్తి ద్వారానే రాజ్యాధికార హక్కు సాధ్యమౌతుందని జై గోకుల్ కృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారంనాడు జరిగిన యాదవ సంఘాల నేతలు, యువత పెద్ద సంఖ్యలో హాజరైన ఈ వేడుకలో, మాణిక్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఐక్యత, సామాజిక శక్తి, రాజకీయ హక్కులు, రాజ్యాధికార సాధన వైపు తీసుకోవాల్సిన సమిష్టి కృషిపై ఆయన సుదీర్ఘంగా ఆయన మాట్లాడారు. యాదవ జాతి ఎప్పటి నుంచో ఈ దేశ అభివృద్ధికి వెన్నెముకలా నిలుస్తూ వస్తూ ఉందని , యాదవులు రాజకీయంగా మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సామూహిక శక్తి ద్వారా మాత్రమే హక్కులు, గౌరవం, ప్రాతినిధ్యం పెరుగుతాయని ఆయన పిలుపునిచ్చారు. కార్తీక మాసం పవిత్రత, వనభోజన ఆవశ్యకత గురించి చెబుతూ, యాదవుల అభివృద్ధి,ఐక్యత, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తన వంతు కృషి కొనసాగిస్తానని మాణిక్ యాదవ్ తెలిపారు.



అల్వాల్ లో హెర్బల్ లైఫ్ లో అవార్డులను అందుకున్న నారీమణులు..

# హెర్బల్ లైఫ్‌లో అవార్డులను అందుకున్న మహిళలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) నవంబర్ 16 ( నమస్తే ఉదయం ):- ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యమే మహాభాగ్యంగా మార్చుకోవాలని వెల్నెస్ కోచ్ జ్యోతి యాదవ్ అన్నారు. ఆదివారం అల్వాల్ లో హెర్బల్ లైఫ్ వెల్ నెస్ కోచ్ జ్యోతి యాదవ్ ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు అల్వాల్ లో వెల్ నెస్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ రోజుల్లో చిన్న వయసులోనే అధిక బరువు వలన అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ బీపీ ,షుగర్, థైరాయిడ్ లు వస్తున్నాయని గుర్తు చేశారు. అలాంటి వారికి మా యొక్క వెల్ నెస్ సెంటర్ ద్వారా మంచి పౌష్టిక ఆహారం ద్వారా మంచి లైఫ్ స్టైల్ ను మార్చుకునే అవకాశం ఉందన్నారు. తద్వారా ఫ్యూచర్ లో ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా మంచి ఆరోగ్యం కల్పించెందుకు హెర్బల్ లైఫ్ అవగాహన సదస్సు నిర్వహించామని అన్నారు. ప్రజల్లో ఆరోగ్యం కోసం అవగాహన కల్పించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. మా యొక్క వెల్ నెస్ కమ్యూనిటీ సెంటర్ ద్వారా ఎంతో మంది ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గిరి ప్రసాద్, రమా, ప్రియ, జ్యోతి యాదవ్,శారదా మాయ, జ్యోతి , లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.



## శివాలయం బస్తీలో త్రాగునీరు సరఫరా చేయాలి

### ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

కూకట్ పల్లి, నవంబర్ 16 (నమస్తే ఉదయం) శివాలయం బస్తీలో మౌలిక సదుపాయాలు కల్పనకు ఎల్లవేళల కృషి చేస్తారని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల శివాలయం బస్తీ నివాసితుల గృహాల కింద నుండి వెళ్లిన పైప్ లైన్ 60 సంవత్సరాల కింద నిర్మించడంతో ఆ పైప్ లైన్లు మంచినీరు లీకేజ్ అవుతుందని స్థానిక గృహ నివాసతులు, బస్తీ వాసులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ వెంటనే ట్రాన్స్మిషన్ జీఎం రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి ఆదివారం పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అట్టి పనులను కాంట్రాక్టర్ తో కలిసి సమస్యను పరిశీలించి సమస్య పకడ్బందీగా మరమ్మత్తులు చేసి మళ్లీ సమస్య పునరావృతం కాకుండా చూడాలని గుత్తేదారకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శివాలయం బస్తీ ప్రెసిడెంట్ ఎర్ర నరసయ్య, కురుమయ్య, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ ఓవైసీ కి పుష్పగుచ్చం అందజేస్తున్న నవీన్ యాదవ్

## హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని మర్యాదపూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్

హైదరాబాద్, నవంబర్ 16(నమస్తే ఉదయం) ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నవీన్ యాదవ్ ఆదివారం హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ ఓవైసీ ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.


# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినామీలను వెంటనే నెరవేర్చాలి: చీమ శ్రీనివాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) నవంబర్ 16 (నమస్తే ఉదయం ):- తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఘట్కేసర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులారా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు ఎజెండాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులారా కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు చెయ్యలేదన్నారు. డిసెంబర్ 7 వ తేదీ తో వస్తే రెండు సంవత్సరాలు పూర్తవుతాయన్నారు. కానీ నేటికీ ప్రభుత్వం ద్వారా కనీసం ఒక స్పష్టమైన ప్రకటన రాలేదని గుర్తు చేశారు. దానికోసమే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ లోపు లేదా డిసెంబర్ 9 లోపు ప్రభుత్వం నుండి ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి మొట్టమొదటిగా ఉద్యమకారులున్ని గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఇచ్చిన హామీల అమలు ప్రారంభం చేయాలని ప్రియ తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుతున్నామని చెప్పారు. ఒకవేళ ప్రభుత్వం ద్వారా స్పష్టమైన ప్రకటన రాకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారుల హామీల ఎజెండాగా పోటీకి సిద్ధం కావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపునిస్తోందన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మంత్రులని అనేకసార్లు కలిసి అనేక సభలు సమావేశాలు పెట్టి, ఎమ్మెల్యేలను అనేక సార్లు కలిశాం అన్నారు.




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్.


కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను అనేకసార్లు కలవడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వేలాది లేఖలు పంపిన కానీ నేటి వరకు స్పష్టమైన ప్రకటన రాలేదన్నారు. ప్రభుత్వం చేస్తుందనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇచ్చిన భరోసాతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మద్దతుగా నిలిచమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారుల ఓట్లు కావాలంటే ప్రభుత్వం వెంటనే స్పందించాలి స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా ఉద్యమకారుల హామీల అమలుపై గొంతు విప్పాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని తెలంగాణ ఉద్యమకారులకు ఆయన సూచించారు.



డాక్టర్ శిరీష, సంతోష్ కుమార్ ల వివాహ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతున్న స్నేహితులు



డాక్టర్ శిరీష, సంతోష్ కుమార్ ల కుటుంబ సభ్యులు



వధూవరులను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న స్నేహితులు

## ఘనంగా డాక్టర్ శిరీష, సంతోష్ కుమార్‌ల వివాహ వేడుక



బుద్వేల్, నవంబరు 16 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీ వాస్తవ్యులు, రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో శానిటరీ సూపర్ వైజర్ గా పనిచేస్తున్న శ్రీశైల వీరాంజనేయులు, సువర్ణ ల కుమార్తె డాక్టర్ శిరీష వివాహం తాండూర్ వాస్తవ్యులు సుధాకర్, అనురాధ ల కుమారుడు సంతోష్ కుమార్ తో ఆదివారం రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లి సామ దామోదర్ రెడ్డి గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. వివాహ వేడుకలో ఇరు కుటుంబాల బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



కోలాటం ఆడుతున్న మహిళలు

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### కాలి బూడిదైనా వస్తువులు

బుద్వేల్, నవంబరు 16 (నమస్తే ఉదయం) : ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమైంది. ఇంటిలోని గృహపకారణాలు దుస్తులతో సహా ఫర్నిచర్ కాలి బూడిదయింది. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం శివరాంపల్లి లో జరిగింది. ఈ ప్రమాదంలో ఫ్రిడ్జ్,వాషింగ్ మిషన్, ఇన్వెటర్, బీరువా, డబుల్ కాట్ మంచం, వస్త్రాలు, వంట సామాగ్రి, నగదు, అగ్నికి ఆహుతై పోయాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఇళ్లు మొత్తం మంటలు చెలరేగి క్షణాల వ్యవధిలో ఇల్లు మొత్తం దగ్ధమైందని బాధిత కుటుంబీకులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఫైర్ స్టేషన్ ఎస్ఐ చంద్రనాయక్ ఘటన వివరాలు తెలిపారు. శివరాంపల్లి లో శివకుమార్ గాయత్రి మోడల్ స్కూల్ పక్కన టిఫిన్ సెంటర్ ను నిర్వహిస్తున్నాడు. ముందు టిఫిన్ సెంటర్ దాని వెనక చిన్న రూమ్ లో ఇన్వెటర్ తో పాటు గృహపకరణలు ఉన్నాయి. ఇన్వెటర్ ఓవర్ హీట్ కారణంగా విద్యుత్ షాక్ ఏర్పడి ఇల్లు పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రమాదం జరగడంతో ప్రాణాపాయం తప్పిందన్నారు. దాదాపు లక్షన్నర వరకు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు కాలేదని అత్తాపూర్ సిఐ నాగేశ్వర్ రావు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733